క్లుప్తంగా

చెక్కుల అందజేత



మహబూబాబాద్ రూరల్: అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతిచెందిన హోంగార్డు రాజు కుటుంబానికి హోంగార్డు వెల్ఫేర్ ఫండ్‌లో భాగంగా రూ.15వేల చెక్కును అతడి భార్య మౌనికకు మంగళవారం జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అందజేశారు. అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న మరో హోంగార్డు శంకరయ్యకు మెడికల్ ఏయిడ్‌లో భాగంగా హోంగార్డు వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ.10వేల చెక్కును ఆయనకు ఎస్పీ అందజేశారు.

లబ్ధిదారుల ఎంపిక



మహబూబాబాద్: రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ప్రాంగణంలో మంగళవారం ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేసి పేర్లు ప్రకటించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కమిషనర్ ప్రసన్నరాణి, మెప్మా డీఎంసీ విజయ, మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు.

లోగో ఆవిష్కరణ



మహబూబాబాద్ రూరల్: సీఎం కేసీఆర్ మెడలు వంచాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోత్ రాములునాయక్ అన్నారు. నిరుద్యోగులు విద్యార్థుల కోసం పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ఏర్పాటు చేసిన టీ–సేవ్ లోగోను మంగళవారం జిల్లా కేంద్రంలో రాములునాయక్ ఆవిష్కరించి మాట్లాడారు. వెంకటేష్, రాజు, పవన్, రవి, సాగర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

17న షాపు రీటెండర్

మహబూబాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని గాంధీపార్క్ ఎదురుగా గల షాపు నంబర్ 1కి ఈనెల 17న రీటెండర్ నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ టి.ప్రసన్నరాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. షాపు నంబర్ 1కి కాల వ్యవధి పూర్తి కావడంతో తిరిగి మే 1నుంచి వచ్చే సంవత్సరం మార్చి31 వరకు లీజు పొందుటకు ఈనెల 11న బహిరంగ వేలంతో పాటు షీల్డ్ టెండర్ నిర్వహించగా టెండర్‌దారులు ఎవరు కూడా టెండర్‌లో పాల్గొనలేదన్నారు. తిరిగి ఈనెల 17న సాయంత్రం 4గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు డిపాజిట్ రూ.50వేల టెండర్ షెడ్యూల్లు రూ. 300, సేల్స్ టాక్స్ రూ.50 చెల్లించాలన్నారు.

అలవెన్స్ పునరుద్ధరించాలి

మహబూబాబాద్: ఉపాధి కూలీలకు అలవెన్స్ పునరుద్ధరించాలని బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేసి ఏఓ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. ఉపాధి పథకానికి రూ.2.5లక్షల కోట్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, లక్ష్మణ్, సోమయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో హాల్‌టికెట్లు

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2023–24 విద్యాసంవత్సరానికి గాను ఆరో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని టీఎస్ డబ్ల్యూఆర్‌ఎస్ గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ కె. ప్రత్యూష మంగళవారం తెలిపారు. హాల్ టికెట్లను టీజీటీడబ్ల్యూ గురుకులం.తెలంగాణ.గౌట్.ఇన్ లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఈనెల 16వ తేదీ ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్న 1గంట ఉంటుందన్నారు. వివరాలకు సాంఘిక సంక్షేమ గురుకులాల పాఠశాలలను సంప్రదించాలన్నారు.

రెండు వాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

దంతాలపల్లి: మండలంలోని వేములపల్లి గ్రామ శివారులో రెండు వాహనాలు ఢీకొన్న సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నర్సింహులపేట పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న జున్ను భిక్షపతి డ్యూటీపై సూర్యాపేట్ వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన చిర్రగాని శ్రీనివాస్ ఇన్నోవా కారులో వస్తుండగా.. వేములపల్లి శివారులో ఎదురుగా మామిడి కాయల లోడుతో వస్తున్న టాటా యోధ వాహనం ఢీకొట్టింది. భిక్షపతికి, శ్రీనువాస్‌కు గాయాలు కాగా చికిత్స నిమిత్తం తొర్రూరు ఆస్పత్రికి తరలించారు. భిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం వాహనం డ్రైవర్ మహమ్మద్‌ఖాన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

సామాజిక దార్శనికుడు పూలే

బీసీ ఉద్యమ నాయకుడు, సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు బాపూలే జయంతి వేడుకలను మంగళవారం జిల్లా వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సామాజిక దార్శనికుడు జ్యోతిబా పూలే అన్నారు. బడుగుల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు.

- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు



బయ్యారం: పూలే దంపతుల విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న సంఘాల నాయకులు



నెహ్రూసెంటర్: నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న నాయకులు



తొర్రూరు: నివాళులర్పిస్తున్న ఆర్డీఓ, నాయకులు



మరిపెడ రూరల్: ధరావత్‌తండాలో..



మహబూబాబాద్ రూరల్: అమనగల్ గ్రామంలో..



కేసముద్రం: ఇనుగుర్తిలో నివాళులర్పిస్తున్న ఎస్సై తిరుపతి



మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్



కురవి: సీఐటీయూ ఆధ్వర్యంలో..



నెల్లికుదురు: శ్రీరామగిరి గ్రామంలో..



పెద్దవంగరలో..



గార్ల: నివాళులర్పిస్తున్న ఉద్యోగులు, నాయకులు



తొర్రూరు రూరల్: అమ్మాపురంలో..



దంతాలపల్లి: మండల కేంద్రంలో..



డోర్నకల్: మున్సిపల్ కార్యాలయంలో..



మరిపెడలో..



గూడూరు: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రతి వార్డుకు రూ.50లక్షల కేటాయింపు

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్/మహబూబాబాద్ అర్బన్: సీఎం కేసీఆర్ మానుకోట మున్సిపాలిటీకి రూ.50కోట్లు కేటాయించారని దానిలో ప్రతి వార్డుకు రూ.50లక్షలు కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 5, 17వార్డులతో పాటు పలు వార్డులలో మంగళవారం ఎమ్మెల్యే బుల్లెట్ బైక్ నడుపుకుంటూ ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మాణం చేసుకున్న వారు జీఓ 58, 59 దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వం మరోసారి అవకాశం ఇచ్చిందన్నారు.



బుల్లెట్ బైక్‌పై వెళ్తూ సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కమిషనర్ ప్రసన్నరాణి, డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్, కౌన్సిలర్లు పుష్పలత రెడ్డి, నాగలక్ష్మి, జనార్దన్, బాలునాయక్, నాయకులు పాల్గొన్నారు.

వీఓఏలకు రూ.26వేల వేతనం ఇవ్వాలి



తొర్రూరు: ఎంపీపీకి వినతిపత్రం ఇస్తున్న వీఓఏలు

తొర్రూరు: మహిళల ఆర్థికాభివృద్ధి తోడ్పడుతున్న వీఓఏల వేతనాలు పెంచాలని సంఘం మండల అధ్యక్షుడు సనికినేని శ్రీనివాస్ కోరారు. వీఓఏల సమస్యలపై మంగళవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్యకు వీఓఏలు వినతిపత్రం సమర్పించారు. వేతనం రూ.26 వేలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రతినిధులు రవీందర్, మంజుల, సబీనా, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో కీలక పనులు నిర్వహిస్తున్న వీఓఏలకు నెలసరి వేతనం రూ.26వేలు ఇవ్వాలని వీఓఏల సంఘం అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో భాగంగా ఈ నెల 16వ తేదీ వరకు సంఘాల ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ పనులు చేయమని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే 17 నుంచి నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పవన్, లలిత, అక్బర్, రమేష్, రమేష్, నారాయణ్‌సింగ్, అరుణ, శోభా, తులసి, శరయ్య, రాధిక పాల్గొన్నారు.

ఏఐకేఎస్ ఆవిర్భావ వేడుకలు

కేసముద్రం: మండల కేంద్రంలో ఆలిండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) 87వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం తెలంగాణ రైతు సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి మార్తనేని పాపారావు, యాకుబ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.



కేసముద్రం: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న, జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని రైతు సంఘ కార్యాలయం వద్ద మంగళవారం కిసాన్‌సభ పతకాన్ని రాజన్న ఆవిష్కరించారు. కార్యక్రమంలో కిరణ్, శ్రీను, నాగన్న, వెంకన్న, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాలలు అన్ని రంగాల్లో చైతన్యం కావాలి



అభివాదం చేస్తున్న నాయకులు

నెల్లికుదురు: ప్రభుత్వ పథకాలతోపాటు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాలల ఆత్మగౌరవ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందే ప్రముఖ కళాకారుడు నాగెల్లి మురళీ పాడిన పాటలతో ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లి సుధాకర్ మాట్లాడుతూ.. మాలలు అన్ని రంగాల్లో చైతన్యం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో గుర్రాల లింగయ్య, జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబు రావు, పొలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్, రాష్ట్ర, జిల్లా, మండలాల బాధ్యులు భవాణి, రమేష్, ప్రకాష్, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

అన్నిరకాల సేవలు అందిస్తాం..

మహబూబాబాద్ రూరల్: వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలు అందించేందుకు కృషి చేస్తామని మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ అన్నారు. మంగళవారం ఏఎంసీ కార్యాలయంలో నూతన పాలకవర్గాన్ని సెక్రెటరీ రాజేందర్, సిబ్బంది సన్మానించారు. ఈ సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ గుండా రాజశేఖర్, డైరెక్టర్లు బాలు, ఎలేందర్, బిక్షం, నరేష్, వెంకన్న, ఆంజనేయుల పాల్గొన్నారు.

సన్మానం



కేసముద్రం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ నిర్వహనలో ఈనెల 9, 10వ తేదీలలో తిరుపతిలో జరిగిన ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు జరిగాయి. ఈ వేడుకలకు ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కవి శీలం రాజిరెడ్డి కవితా గానంతో అందరిని అలరించగా ఆయన్ను ఘనంగా సన్మానించారు.

16న ప్రవేశ పరీక్ష

డోర్నకల్: మోడల్ స్కూల్‌లో 6నుంచి 10వ తరగతిలో అడ్మిషన్ల కోసం ఈనెల 16న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు మోడల్ ప్రిన్సిపాల్ కృష్ణభాను మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. చిలుకోడు శివారు మోడల్ స్కూల్‌లో 16న ఉదయం 6వ తరగతి విద్యార్థులకు 10 గంటల నుంచి 12గంటల వరకు, 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 2గంటల నుంచి 4గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నర్సింహులపేట: పేదల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో అయన మాట్లాడారు. ఈనెల 16న జరిగే టీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరిరెడ్డి, దామోదర్‌రెడ్డి, దేవేందర్, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నర్సింహులపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే పూజలు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఆనెపురం గ్రామంలో నాగేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ నాగేంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మనాయక్, సతీష్, సర్పంచ్ సూరనాయక్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

18న జాబ్‌మేళా

కొత్తగూడ: ఈనెల 18 ఐటీడీఏ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భారతి తెలిపారు. మంగళవారం మాట్లాడుతూ.. పదో తరగతి ఆపైన విద్యార్హతలు ఉన్న నిరుద్యోగులు అర్హులన్నారు. టెలీ కాలింగ్, ఐటీసీ ప్రైవేట్ లిమిటెడ్, ఏజిల్ ఏయిర్ పోర్ట్ సర్వీసెస్, ఫార్మసీ, డీమార్ట్, కేఎఫ్‌సీ, ఇన్నోవా సర్వీసెస్ సంస్థల్లో పని చేయుటకు ఆసక్తి కలిగిన గల వారు ఆధార్‌కార్డుతోపాటు విద్యార్హత ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

సరుకుల అందజేత

మరిపెడ: రంజాన్ పండుగను పురస్కరించుకొని 5వ వార్డులో పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో మహ్మద్ జహంగీర్, ముజహీద్‌అలీ, మౌలాన, బద్ది ఉజామనోమనియ, వార్డు కౌన్సిలర్ పానుగోతు సుజాతవెంకన్న, సయ్యద్ పాల్గొన్నారు.

చిన్నముప్పారంలో బలగం సినిమా ప్రదర్శన

నెల్లికుదురు: మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో మంగళవారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ రాయిలి ఉప్పలయ్య తల్లిదండ్రులు రాయిలి పరశురాములు పిచ్చమ్మ జ్ఞాపకార్థం ఈ సినిమాను ప్రదర్శించారు. అశోక్, శేఖర్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం

తొర్రూరు: కంటి వెలుగుతో నేత్ర సమస్యలు దూరం అవుతాయని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని 10వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రేవతి, నాయకులు శంకర్, నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కురవి: జార్జిరెడ్డి వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు బానోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) హైస్కూల్ ఆవరణలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాకేష్, లోకేష్, శ్యామలత, స్వర్ణ, మధుప్రియ, ప్రవీణ్, జైపాల్, సతీష్ పాల్గొన్నారు.

12రకాల సరుకులు ఇవ్వాలి

బయ్యారం: ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేషన్‌షాపుల్లో పేదలకు 12రకాల నిత్యావసర సరుకులను ఇవ్వాలని కోరుతూ మంగళవారం మండలంలోని గంధంపల్లి–కొత్తపేటలో పీవైఎల్, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పీవైఎల్ జిల్లా నాయకుడు కొలిపాక రవి పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు

దంతాలపల్లి: మండలకేంద్రంలో గల ప్రజావైద్యశాలలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమంలో 62 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు చైతన్య, స్పందన తెలిపారు. ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

తొర్రూరు రూరల్: గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్నగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని వెంకటాపురంలో స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఎస్‌బీఎం ప్రతినిధులు గ్రామ పరిసరాలను పరిశీలించారు.

అవార్డు ప్రదానం



గార్ల: హైదరాబాద్‌లోని త్యాగరాయ కళానిలయంలో మంగళవారం గార్లవాసి బూడిద అరుణ్‌గౌడ్‌కు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్నాడు. అరుణ్‌గౌడ్‌కు నంది అవార్డు రావడం పట్లసర్పంచ్ అజ్మీర బన్సీలాల్, శ్రీనివాసరావు, ఈశ్వర్‌లింగం, సత్యం అభినందించారు.

కోవిడ్‌పై పోరుకు సర్వం సిద్ధం

నెహ్రూసెంటర్: కోవిడ్ నియంత్రణ చర్యల్లో భాగంగా మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి బృందం పోరుకు సర్వం సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకట్ ఆధ్వర్యంలో మంగళవారం కోవిడ్ మాక్ డ్రిల్ నిర్వహించారు.

రక్తనమూనాల సేకరణ

మరిపెడ రూరల్: బోధకాలు రాకుండా నివారిద్దామని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి అన్నారు. జిల్లా వైద్యారోగ్య అధికారి ఆదేశాల మేరకు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మండలంలోని గుండెపుడిలో మూడు వైద్య బృందాలుగా ఏర్పడి 300 మంది వద్ద రక్త నమునాలు సేకరించారు. కార్యక్రమంలో డాక్టర్ సుధీర్‌రెడ్డి, సభ యూనియన్ ఆఫీసర్ యాకయ్య, సూపర్‌వైజర్ సుదర్శన్, హెల్త్ అసిస్టెంట్ వీరన్న, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నీరు విడుదల..!

బయ్యారం: బయ్యారం పెద్దచెరువు మూసి ఉన్న తూము షెటర్లు అర్ధరాత్రి తెరుచుకుంటున్నాయి. దీంతో చెరువులో నుంచి నీటిని అక్రమంగా బయటకు తీస్తుండటంతో ఆయకట్టు రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఇరిగేషన్ శాఖ వారి కనుసన్నల్లోనే ఈ తంతు జరుగుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. కాగా చెరువు నీటిని అక్రమంగా విడుదల చేయటంపై సాక్షి ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్‌ను వివరణ కోరగా చెరువునీటిని అక్రమంగా విడుదల చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

జయప్రదం చేయండి

కేసముద్రం: తిరుపతిలో ఈనెల 16నుంచి 18 వరకు జరిగే ఐఎఫ్‌టీయూ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్ లింగన్న పిలుపునిచ్చారు. మంగళవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు చంద్రమౌళి, సరస్వతి, అశోక్, శ్రీనివాస్, మంగమ్మ, రమేష్ పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు ఇవ్వాలి

నెహ్రూసెంటర్: రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు కె.భాస్కర్‌రెడ్డి అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లిలో ప్రజాపంథా రాష్ట్ర కమిటీలో ముద్రించిన కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. 24వ తేదీన జిల్లా కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాకయ్య, శంకరయ్య, వీరు, అఖిల్, వెంకన్న పాల్గొన్నారు.

చోరీల నివారణపై అవగాహన

గూడూరు: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎండకాలంలో భయట పడుకునే వారు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లలో చోరీలు జరిగే అవకాశం ఉందన్నారు. ఇంటికి తాళం వేసి దూర ప్రయాణాలకు వెళ్లే వారు దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు రాణాప్రతాప్, దిలీప్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన గంగమ్మ, భవాని జాతర

మరిపెడ రూరల్: గంగభవాన్ని జాతర మూడు రోజుల పాటు కనుల పండువగా కొనసాగి మంగళవారంతో ముగిసింది. జాతర చివరి రోజు ఆయలంలో చంద్రపట్నం, జాగిళాలు పోవడం, యాకసాయి ముద్ద కార్యక్రమాలు నిర్వహించటంతో జతర ముగిసిందని ఆయలన ప్రధాన పూజారి యాసారపు లింగయ్య తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రామసహాయం సత్యనారాయరెడ్డి, జెడ్పీటీసీ శాదర, మాణిక్యం, సర్పంచ్ దిగజర్ల శ్వేతముఖేష్ పాల్గొన్నారు.

'కోలాటం గజ్జె పూజ' మహోత్సవం

కురవి: మండలంలోని మోద్గులగూడెం గ్రామంలో మంగళవారం ఘనంగా కోలాటం గజ్జె పూజ మహోత్సవం జరిగింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం తెట్టెలపాడు గ్రామానికి చెందిన హరే శ్రీనివాసా కోలాట బృందం మాస్టర్ శ్రీకాంత్‌కన్నా ఆధ్వర్యంలో మోద్గులగూడెంలోని మహిళలకు నెల రోజులపాటు కోలాటం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప్పలయ్య, నిర్మల, వీరన్న, వెంకన్న పాల్గొన్నారు.